Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 100
సంచిక : 223
పేజీలు : 3
శనివారం, ఏప్రిల్ 25, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

## భద్రాద్రి జిల్లాలోని న్యాయమూర్తుల బదిలీలు

**టీ మీడియా, ఏప్రిల్ 24 , కొత్తగూడెం లీగల్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి - కమ్ - మొదటి తరగతి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్న అర్రమరాజు సుచరిత, మెదక్ జిల్లా, అల్లాదుర్గ జూనియర్ సివిల్ జడ్జి- కమ్- మొదటి తరగతి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్‌గా బదిలీ అయ్యారు. ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి - కమ్ - మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ గా విధులు నిర్వహిస్తున్న దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి రంగారెడ్డి జిల్లా, ఎల్.బి. నగర్ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి - కమ్ - రెండవ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్, (జువెనైల్ కోర్టు) గా బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు గద్వాల్ లో విధులు నిర్వహించిన నెరెల్ల వెంకట హైమ పూజిత ను కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి - కమ్ - మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ గా నియమించారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లా, ఆమనగల్ జూనియర్ సివిల్ జడ్జి- కమ్- మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ గా ఇప్పటి వరకు పని చేసిన స్వరూప కాటం ను ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు.

# పాలేరులో ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

- **శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి**
- **ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం.**



**టీ మీడియా, ఏప్రిల్ 24 ,ఖమ్మం:** "ప్రభుత్వం అంటే ప్రజల కోసం.. ప్రజల వద్దకే పాలన" అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరునియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిశ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించారు.

**అధికారులంతా ఒకే చోట..**
ఈ ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు.. ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం.

**క్లస్టర్లుగా ఏర్పాటు**
ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నాలుగు మండలాల్లో క్లస్టర్లు గా విభజించారు. మండలానికి ఆరు నుంచి ఏడు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. అందులో ఒక్కొక్క క్లస్టర్ కు 6నుంచి 10 పంచాయతీలను

మిగతా 3లో

# ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపద

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాచందన**

**-జిల్లాలో పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం**




**టీ మీడియా, ఏప్రిల్ 24 , భద్రాద్రి కొత్తగూడెం:** శుక్రవారం నాడు స్థానిక సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నందు గల మీటింగ్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి జె.స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమము, అంగన్వాడీ కేంద్రాలలో విద్యనున విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే, అక్షరభ్యాసం, అన్నప్రసన, గర్భిణీలకు శ్రీమంతాలు, జిల్లా స్థాయిలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి సిడిపివోలకు, సూపర్వైజర్లకు, పోషణ అభియాన్ సిబ్బందికి, అంగనవాడి టీచర్లకు మేమేంటో,ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ విద్యచందన మాట్లాడుతూ ఆరోగ్యవంతులైనా పౌరులే దేశానికి అసలైన సంపద అని మనం తీసుకునే ప్రతి ముద్ద మన ఆరోగ్యానికి పెట్టుబడి కావాలన్నారు. ఈ పోషణ పక్వాడా స్ఫూర్తిని ఈ 15 రోజులే కాకుండా, ఏడాది పొడవునా కొనసాగించే విధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అంగన్వాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని కోరారు. 2026 పూర్తి అయ్యే నాటికి మన జిల్లా పోషకాహార లోప రహిత జిల్లాగా నిర్మించుకోవాలనే లక్ష్యంగా పెట్టుకొని క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేయాలని, కేవలం ఆహారం తినడం వేరు, శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు అందేలా 'పోషక విలువలు' ఉన్న ఆహారం తీసుకోవడం వేరు అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లెనినా మాట్లాడుతూ పోషణ పక్వాడ 2026 కార్యక్రమంలోభాగంగా జిల్లాలో ఉన్న 2061 అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులతో పాటు ప్రజలలో కూడా పౌష్టికాహార విలువల పై అవగాహన పెంపొందించామని తెలిపారు.ఒక బిడ్డ ఆరోగ్యం తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే మొదలవుతుందని, గర్భిణీ స్త్రీలు ఐరన్ ,ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లతో పాటు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి బలమైన ఆహారం

మిగతా 3లో

# నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి

**-ఆర్థిక స్వావలంబన సాధించాలి**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**టీ మీడియా, ఏప్రిల్ 24 ,పాల్వంచ:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని, శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన "నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్" ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ

మిగతా 3లో



## బిఎస్ఎన్ఎల్ సేవలు మెరుగుపరచాలి

**అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎంపీ రఘురాంరెడ్డి**

**టీ మీడియా, ఏప్రిల్ 24 ,ఖమ్మం:** గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలని టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ(టీఏసీ) సభ్యులు బిఎస్ఎన్ఎల్ అధికారులను కోరారు. శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో టీఏసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ ఇబ్బందులపై కమిటీ సభ్యులు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలో కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, మచ్చా రామారావు, సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**అనేక అంశాల ప్రస్తావన.**
కూసుమంచి ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు అత్యంత పేలవంగా ఉన్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని, వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ ఖమ్మం కార్యాలయంలో సిమ్ కార్డులు నిరంతరం అందుబాటులో ఉంచాలని కోరారు. ?బోనకల్, చింతకాని మండలాల్లో నెట్‌వర్క్ పరిధిని విస్తరించేందుకు మరిన్ని నూతన టవర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.గోవిందాపురం గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అస్సలు అందడం లేదని, అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిశీలించాలని కోరారు. వైరా, బ్రాహ్మణపల్లి, ఉప్పలమడక గ్రామాల్లో నెలకొన్న సిగ్నల్ సమస్యలను పరిష్కరించాలన్నారు.

**నూతన టవర్ల ఏర్పాటుకు తీర్మానం**
ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా, నగరంలోని ఇందిరానగర్, గోశాల ప్రాంతాల్లో మెరుగైన సిగ్నల్ కోసం నూతన టవర్ల ఏర్పాటు అంశాన్ని త్వరితగతిన ఆచరణలోకి తేవాలని సమావేశం తీర్మానించింది.

**అధికారుల అభయం.**
టీఏసీ ?సభ్యుల విజ్ఞప్తులపై బిఎస్ఎన్ఎల్ డీజీఎం రాజశేఖర్, ఏజీఎం స్పందిస్తూ.. సమస్య తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో అవసరమైన చోట కొత్త టవర్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాంరెడ్డి సూచనల మేరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, సిగ్నల్, ఇంటర్నెట్ సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## ఖమ్మంలో రైతుల కోసం మహాధర్నా

**-కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ నేతల ధర్నా**

**-కలెక్టర్ కు వినతి**

**టీ మీడియా,ఏప్రిల్24, ఖమ్మం:** రైతులు గత కొద్ది రోజులుగా పడుతున్న ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలో రైతు మహా ధర్నాచేపట్టారు. జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మదు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున తరలి వచ్చిన రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. మొక్కజొన్నలను, వరిని కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ.. జే.సీ శ్రీనివాసరెడ్డికి లికిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఇతర పార్టీ ముఖ్య నాయకులు హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ విధానాలను, రైతులు పట్ల వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. ప్రభుత్వంపై విమ్మర్శలు చేశారు.



## ఇన్‌చార్జి ఎంపీఓగా బాధ్యతలు

## స్వీకరించిన మల్లెల రవీంద్ర ప్రసాద్

**టీ మీడియా,ఏప్రిల్24,సింగరేణి(కారేపల్లి)కామేపల్లి:**కారేపల్లి ఎంపీఓగా కొనసాగుతున్న మల్లెల రవీంద్ర ప్రసాద్, కామేపల్లి మండలానికి ఇన్‌చార్జి ఎంపీఓగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామేపల్లి మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎంపీడీవో జి రవీందర్, కంప్యూటర్ ఆపరేటర్లు మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు మంజూరు..డిప్యూటీ సీఎంకు

## కృతజ్ఞతలు తెలిపిన నాయకులు, గ్రామస్తులు.

**టీ మీడియా, ఏప్రిల్ 24 ,ముదిగొండ :** మండల పరిధిలోని సువర్ణపురం రెవెన్యూ ముదిగొండ శివారులో ఉన్న ఎన్నో ఏళ్ల నాటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టకి కాంగ్రెస్ పార్టీ ముదిగొండ, సువర్ణపురం, లక్ష్మీపురం నాయకుల అభ్యర్ధన మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చెర్మన్ రాయల నాగేశ్వరావు కృషి తో సుమారు మూడు లక్షల రూపాయలతో నూతన కరెంటు పోల్ ఏర్పాటు చేసి, కరెంట్ ట్రాన్సారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు, రాయల నాగేశ్వరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. జరుగుతున్న పనులను ముదిగొండ మాజీ జడ్పీటీసీ లు మందరపు నాగేశ్వరావు, పసుపులేటి దేవేంద్రం, సర్పంచ్ పసుపులేటి నసారయ్య, ఉపసర్పంచ్ జెట్టి అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు నాయకులు అస్గర్,మీగడ శ్రీనివాస్,కొమ్ము నరసింహారావు, జెట్టి వినోద్,కందుకూరు రాకేష్,వేల్పుల హరికృష్ణ, మాణిక్యం అఖిల్ దాస్,తదితరులు పరిశీలించారు.



# బిఆర్ఎస్ నాయకులకు రైతుల పక్షన మాట్లాడే అర్హత లేదు

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ**

**చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

**టీ మీడియా, ఏప్రిల్ 24 ,ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు..మీకు రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో పండనంతా విధంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం వరి, మొక్కజొన్న పండడం హర్షనీయమన్నారు..రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.. దానికి తక్కట్టుగానే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు..రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కోనుగోలు చేస్తామన్నారు..వీరు మోసలి కన్నీరు కారుస్తూ, సానుభూతిని తెలియజేయనవసరం లేదని హెచ్చరించారు..రైతులు అంత యార్డ్ లలో బస్తా లను కాటాలు వేసుకునే పనుల్లో ఉన్నారు..రైతులకు అవసరం ఉన్న చోట కోనుగోలు కేంద్రాలను తెరిచి,ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం సృష్టమైన ఆదేశాలు జారీ చేసింది అని



పేర్కొన్నారు..ప్రభుత్వానికి ఎంత కష్టమైన,నష్టమైనా భారించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు,తుమ్మల నాగేశ్వరరావు గారు,పోంగులేటి శ్రీనివాసరెడ్డి గారు సృష్టమైన ఆదేశాలు ఇచ్చారు..ఇప్పటికే మూపై కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు..ఇంకా అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు..ఇప్పటికే 50వేల మెట్రిక్ టన్నులు కోనుగోలు కేంద్రాల ద్వారా కోనుగోలు చేయడం జరిగిందని తెలిపారు..ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యానారాయణ గౌడ్, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, బాలగంగాధర్ తిలక్,బాణాల లక్ష్మణ్, పాలకుర్తి నాగేశ్వరరావు,మూడుమూంతల గంగారాజు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**-ప్రత్యేక గ్రామసభ ..**

**టీ.మీడియా,ఏప్రిల్24,చింతూరు:**చింతూరుమండలంలోని చట్టి గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రత్యేక అధికారి బి. తరుణ్ కుమార్ (ఏ ఈ ట్రైబల్ వెల్ఫేర్, ఐటీడీఏ చింతూరు)వారి అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు . ఈ సందర్భంగా చట్టి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అలీ మాట్లాడుతూ పంచాయతీరాజ్ దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ దోహదపడుతుందని "ఆత్మ నిర్భర్ పంచాయతీ" నిర్మాణానికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు, సొంత ఆదాయ వనరుల పెంపునకు గ్రామసభలలో ప్రజా భాగస్వామ్యం ద్వారా గ్రామపంచాయతీ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. గ్రామ సభలలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా గ్రామాలలోని సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువస్తేనే సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని పెసా కమిటీ ఉపాధ్యక్షులు తుర్రం. చిన్న ముత్తయ్య, కార్యదర్శి పోడియం. రామకృష్ణ తెలియజేశారు, చట్టి గ్రామ పంచాయతీలోని ముఖ్యమైన త్రాగునీరు, సాగునీరు వంటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తానని ఐటీడీఏ ఆధ్వర్యంలో వీరాపురం, చట్టి రోడ్డు కల్వర్టు పనులు కూడా పూర్తయ్యేలా చూస్తారని,రోడ్లు డ్రైనేజ్ వంటి మౌలిక వసతుల కల్పనకు ఉన్నతాధికారులతో చర్చించి తన వంతు సహకారం అందిస్తానని చట్టి గ్రామ ప్రత్యేక ప్రత్యేక అధికారి బి. తరణ్ కుమార్ తెలియజేశారు. గ్రామ ప్రజలు అందజేసిన వినతి పత్రాలను తమ




సమస్యలను స్వీకరించి వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కార్యదర్శివారికి తెలియజేశారు.ఈ గ్రామ సభలో మాజీ ప్రజాప్రతినిధులు రవ్వ. భద్రమ్మ, తుర్రం. రాముడు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది,అంగన్వాడి, ఆశ, డ్వాక్రా యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుబ్బగుర్తిలో ఉచిత భూసార పరీక్షలు

**-రైతులకు శాస్త్రీయ సాగుకు దారి**

**టీ మీడియా, ఏప్రిల్ 24 ,కొణిజర్ల :**ఖమ్మం జిల్లా గుబ్బగుర్తి గ్రామంలో రైతులకు ఉపయోగపడే విధంగా ఉచిత భూసార పరీక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కోరమండల్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించి, వెంటనే ఫలితాలను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా నిపుణులు భూమి సారాన్ని పెంచుకునే మార్గాలు, సేంద్రియ ఎరువుల వినియోగం, పంటల దిగుబడిని పెంచే ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మట్టిలో ఉన్న నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి ముఖ్య పోషక లోపాలను భూసార పరీక్షల ద్వారా గుర్తించి, వాటికి అనుగుణంగా ఎరువులు వినియోగిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని



సూచించారు.ఈ కార్యక్రమంలో ఆగ్రో రైతు సేవా కేంద్రం ప్రొప్రైటర్ కుమ్మరి నాగేశ్వరరావు, కోరమండల్ ఏపీ , తెలంగాణ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ రమేష్, ఖమ్మం జోనల్ మేనేజర్ సుమన్ రెడ్డి, మార్కెటింగ్ ఆఫీసర్ ఫణి, అగ్రోనమిస్ట్ నిఖిలేశ్వర్, వైరా ఎమ్ డి టి గుప్తా నాగేశ్వరరావు పాల్గొని రైతులకు ఉపయోగకరమైన సూచనలు అందించారు.ఇటువంటి ఉచిత మట్టి పరీక్షలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

## గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యం

**ఎంపీఓ రవీంద్రప్రసాద్**

**టీ మీడియా,ఏప్రిల్24,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు సమగ్ర అభివృద్ధి సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్ సూచించారు.భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామసభలో మాట్లాడుతూ, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామాభివృద్దే దేశానికి పునాది అని పేర్కొన్నారు.పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని సూచించారు.ప్రతి గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలిచేలా పాలకవర్గాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్, పంచాయతీ కార్యదర్శి పి. అనిల్ కుమార్, జిపిఓ సుమతి,ఉపసర్పంచ్ భిక్కులాల్, వార్డ్ సభ్యులు



వాంకుడోత్ గాంధీ, కిషన్, గ్రామ పెద్దలు రాందాస్ నాయక్, రాంచందర్ నాయక్, భీముడు నాయక్, మంగీలాల్ నాయక్, రాంజీ నాయక్, దేవులాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పాలేరులో ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

కలిపి ఏర్పాటు చేశారు. ఈ క్లస్టర్ కేంద్రంలో మీటింగ్ ఏర్పాటు చేసి, ప్రజలు, జిల్లా, మండల, గ్రామీణ స్థాయి అధికారులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

**రాయిగూడెం, సుబ్లేడుల్లో తొలి అడుగు**

ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు. మధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది.ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు. "తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

## ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపద

తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల ఆ బిడ్డకు జీవితాంతం అవసరమైన రోగనిరోధక శక్తి లభిస్తుంది అన్నారు, జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో కాలానుగుణంగా సామూహిక వేడుకలైన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతాలు నిర్వహించినట్లయితే పౌష్టికాహార విలువలపై ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలపై మరింత అవగాహన కల్పించినట్లయితే ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వాములవుతారని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా అంగనవాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యాభ్యసించిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంతోపాటు, అన్నప్రాసన , అక్షరాభ్యాసం , శ్రీమంతాలు, పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారికిలి మెమెంటోలు , సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీలత, వైద్య విద్య శాఖ అధికారులు సతీష్, డాక్టర్ రాకేష్, జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, జిల్లా మహిళా సాధికారిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి

జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు.అనంతరం లో కలెక్టర్ మాట్లాడుతూప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని, సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు.అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటాం

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**టీ మీడియా, ఏప్రిల్ 24 , కొత్తగూడెం :** తెలంగాణ ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆర్టీసీ జాబ్ ఆధ్వర్యంలో మూడోరోజు ఉధృతంగా కొనసాగుతున్న సమ్మెలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని మాట్లాడారు. కార్మికులు పట్టుదలతో తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడాలే కానీ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. అనంతరం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కార్మికుల ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతునిస్తుందని, తానే ముందుండి సమ్మెకు నాయకత్వం వహిస్తానని తెలిపారు. కార్మికులు ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా సమ్మె నిర్వహించాలని ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు.అనంతరం కొత్తగూడెం మేయర్ మూడు గణేష్, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్, జై భీమ్ రావు పార్టీ రాష్ట్ర నాయకుడు యెర్ర కామేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజాపన్న నాయకులు మధు, సంజీవ్, సురేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, భారతీయ జనతా పార్టీ నాయకుల తో పాటు వలు పార్టీలకు కార్మిక సంఘాలకు చెందినవారు మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఆర్టీసీ జేఏసీ నాయకులు బి.ఎన్.రావు, నజీర్, భాస్కర్, సరస్వతి, రేణుక, రహంతుల్లా, సైదులు, శేషు, రాటి పాల్గొన్నారు. కాగా మృతిచెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కు నివాళులర్పిస్తూ ఆయన చిత్రపటాన్ని ప్రదర్శించారు.






## కారేపల్లి పీఎస్‌లో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 24 ,కారేపల్లి ( సింగరేణి) :** బీఆర్ఎస్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని శుక్రవారం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా నర్సంపేటలో ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన నేపథ్యంలో పెద్ది సుదర్శన్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశముందనే నెపంతో ఆయన అరెస్ట్ చేయగా అక్కడి ఏసీపీ రవీందర్ రెడ్డి స్వయంగా తన వాహనంలో నర్సంపేట నుండి నెక్కొండ, తొర్రురు, ఖమ్మం మీదుగా కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు ఉన్నారు. కాగా కారేపల్లి మండలం బీఆర్ఎస్ నాయకులు లకావత్ రాము, గంగరబోయిన మురళి, దుంకెన రవీందర్‌లతో పాటు పలువురు నాయకులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని కలిశారు.పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

టీ మీడియా, ఏప్రిల్ 24 ,బూర్గంపహాడ్ : పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం మెరుపుదాడులు చేశారు. దీనికి సంబంధించి టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్ మండలంలోని సారపాక పరిధిలోని జామాయిల్ తోటలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జలకం ప్రవీణ్, సుమన్, సిబ్బందితో కలిసి రైడ్ చేయగా పేకాట ఆడుతున్న 11 మంది పట్టుబడగా ముగ్గురు వ్యక్తులు పరారైనట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.57,915 నగదు, రెండు ద్విచక్రవాహనాలు, 13 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**టీ మీడియా, ఏప్రిల్ 24 , మధిర:** తెలంగాణలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల నిరసనలు శుక్రవారం మిన్నంటాయి. వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన శంకర్ గౌడ్,సమ్మెలో భాగంగా తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆత్మహత్యాయత్నం చేసి, చికిత్స పొందుతూ మరణించారు. శంకర్ గౌడ్ మృతితో మధిర ఆర్టీసీ కార్మికులు, జేఏసీ నేతలు ఆందోళన తీవ్రతరం చేశారు. ఆర్టీసీ డిపో నుంచి కార్మికులు జేఏసీ నేతలు భారీ ర్యాలీగా ఆర్వి కాంప్లెక్స్ చేరుకొని అఖిలపక్ష నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి,వేతన సవరణ పిఆర్సి పెండింగ్ బకాయిల చెల్లించాలన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రైవేట్ డ్రైవర్లను ప్రోత్సహిస్తుందని వక్తలు ఆరోపించారు.




## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

**టీ మీడియా, ఏప్రిల్ 24 ,బూర్గంపహాడ్ :** పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం మెరుపుదాడులు చేశారు. దీనికి సంబంధించి టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్ మండలంలోని సారపాక పరిధిలోని జామాయిల్ తోటలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జలకం ప్రవీణ్, సుమన్, సిబ్బందితో కలిసి రైడ్ చేయగా పేకాట ఆడుతున్న 11 మంది పట్టుబడగా ముగ్గురు వ్యక్తులు పరారైనట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.57,915 నగదు, రెండు ద్విచక్రవాహనాలు, 13 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.



## శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలి

- ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ఆర్టీసీ కార్మికుల కుటుంబాల ర్యాలీ, మానవహారం, రాస్తారోకో

**టీ మీడియా, ఏప్రిల్ 24 , మణుగూరు**

శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని శుక్రవారం 3వ రోజు ఆర్టీసీ కార్మికులు మణుగూరు ఆర్టీసీ డిపో పరిధిలో కార్మికులు, కార్మిక కుటుంబాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీలతో కలిపి రాస్తారోకో నిర్వహించారు. మూడవరోజు సమ్మెకు సిపిఎం, సిపిఐ, టిడిపి, సీపీఐ (ఎంఎల్ )మాస్ లైన్, బీసీ సంఘం, ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. శంకర్ గౌడ్ మృతికి సంతాపం తెలిపారు. ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు జరిపి ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సహకారంతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మణుగూరు ఆర్టీసీ డిపో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తూ పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు కార్మికుల డిమాండ్లు అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వ రంగ సంస్థలో విలీనం చేస్తామన్న హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.